# కార్మిక వర్గ పోరాట పటిమకు ప్రతీక

**మేడే పట్టణ వ్యాప్తంగా భారీ ఎత్తున ఎర్రజెండా పండుగ నిర్వహించాలి**

**సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య**




**తొలిసమయం, కొత్తగూడెం, ఏప్రిల్ 29:**
కార్మిక వర్గ పోరాట పటిమకు ప్రతీకగా నిలిచే మేడే వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని గాజులరాజం బస్తీలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మేడే పండుగను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు ప్రతి బస్తీలో, ప్రతి కూడలిలో ఎర్రజెండాను ఆవిష్కరించి కార్మిక ఐక్యతను చాటాలని కోరారు. కార్మికుల హక్కుల రక్షణ కోసం, వారి సంక్షేమం కోసం సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. శ్రామిక శక్తి విజయకేతనం ఎగురవేసే విధంగా మేడే ప్రదర్శనలు నిర్వహించాలని, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చికాగో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ కార్మిక లోకం ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మే డే ప్రచార వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో నాయకులు గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, ఎండి యూసుఫ్, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే అభివృద్ధి

**గ్రేటర్ వరంగల్ పెరిక సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వడ్డె రవీందర్**

**పెరిక సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి బ్రహ్మోత్సవాలు**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 29:**
కుల సమాజం కలిగిన భారతదేశంలోనే పెరిక కుల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పెరిక కుల సంగీయులు సంఘాలకు, పార్టీలకు అతీతంగా ఐక్యమై పరస్పర సహకారంతో అభివృధి బాటలో నడవాలని గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ వడ్డె రవీందర్ అన్నారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయంలో వడ్డే రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో ఆయన కుల సంగీయులను ఉద్దేశించి మాట్లాడారు. పెరిక కుల సంఘం రి.నెం: 891/2014, 757/2017 ఆధ్వర్యంలో శరభవాహన సేవ బుధవారం ఉదయం భద్రకాళి బ్రహ్మోత్సవాల కమిటీ చైర్మన్ దిడ్డి నరేందర్, కన్వీనర్ ఆచార్య వడ్డే రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనాయి. వరంగల్ పట్టణంలోని భద్రకాళి దేవాలయంలో ప్రతి ఏడాది జరిగే భద్రకాళీభద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత 14 సంవత్సరాలుగా పెరిక కులం ఐక్యతతో అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని, అందులో భాగంగా బుధవారం హస్తా నక్షత్ర వృషభ లగ్న పుష్కరాంశ ఉ. 7.37 ని.లకు ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేదపండితులు పూర్ణకుంభ, వాయిద్య మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక కుల సంఘ పెద్దలు, జిల్లా పెరికకుల సంఘం నాయకులు కుటుంబ సభ్యులతో పాల్గొని అమ్మవారికి భక్తుల గోత్రనామాలతో అర్చన చేసి పూజలు నిర్వహించారు. పెరిక కులం బి.సి వర్గాలలో ఒక సముచిత స్థానం పొందే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ బ్రహ్మోత్సవాలలో పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సాయిని నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అచ్చె వినోద్ కుమార్, జిల్లా నాయకులు బెడిద అనిల్ కుమార్, బెడద వెంకన్న, దొంగరి శ్రీనివాస్, చిలుసాని రాజు పెరిక మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

**ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం వాయిదా**

గతంలో ప్రకటించిన విధంగా బుధవారం ప్రధానం చేయాల్సిన పెరిక కుల ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం వాయిదా వేసినట్లు గ్రేటర్ వరంగల్ పెరిక కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ వడ్డె రవీందర్ తెలిపారు. ఇంటర్, ఐఐటి, మెడిసిన్ తోపాటు ఈరోజు ఫలితాలు వెలువడి అయ్యే పదవ తరగతి విద్యార్థులకు కలిపి ప్రతిభా పురస్కారాలు ఇవ్వాలని కమిటీ నిర్ణయించినందని తెలిపారు. ఇట్టి మార్పును విద్యార్థులు గమనించాలని, తదుపరి ప్రతిభా పురస్కారాల – 2026 బహుకరణ తేదీ త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యక్ష తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**- ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 29**
బుధవారం జిల్లా కలెక్టర్ సీరోలు మండలం ఉప్పరిగూడెం, కాంపల్లి, కురవి మండలలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు, జిల్లా వ్యాప్తంగా సహకార శాఖ 150, ఐకెపి 50, గిరిజన కార్పొరేషన్ 8, మెప్మా 1, శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొత్తం ( 209 ) కేంద్రాల నుండి రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 3934.860 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు,అకాల వర్షాలు రానున్న నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు ప్రభుత్వం సూచించిన



ప్రకారం మ్యాచర్ వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని, ధాన్యం కేంద్రాల వద్ద త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రవాణా చేయు విషయంలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాలను సిద్ధం చేయాలని, గన్ని సంచులు, మ్యాచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, చేర్లు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు, కొనుగోళ్లు చేసిన దాన్యంకు



సంబంధించి రైతుల ఖాతా వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ సివిల్ సప్లై నరసింహారావు, సంబంధిత నిర్వాహకులు పాల్గొన్నారు.

# గుర్రప్ప తండా - ఆకేరు ఇసుక తోడేస్తున్నారు

**- వోల్టా చట్టాన్ని అటకెక్కించిన ఇసుక దొంగలు**

**- భూగర్భ జలాలు, బోర్లు అడుగంటు పోతాయని ఆందోళనలో గుర్రప్ప తండా రైతులు**

**- కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన పలు గ్రామాల్లోని రైతులు**

**- అధికారులు చర్యలు తీసుకోవాలి**

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 29:**
గత టిఆర్ఎస్ పరిపాలనలో జోరుగా సాగిన ఆఖేరు ఇసుక దందా ఇప్పటికే కొనసాగుతుందా! పట్టించుకోవలసిన అధికారులు ప్రభుత్వం మారినా పాత ప్రభుత్వంలో ఉన్న అలవాటుని కొనసాగిస్తున్నారా, ఎండల తీవ్రతతో ఆకేరూ ఇసుకను తోడేస్తుంటే, భూగర్భ జలాలు, బోర్లు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారా! సామూహికంగా కలెక్టర్కు కంప్లైంట్ చేసినా ఫలితం లేక నిరాశ చెందుతున్నారా అంటే నిజమే అనే సమాధానాలు వస్తున్నాయి...మరిపెడ మండలం గుర్రప్ప తండా కు కిలోమీటర్ దూరంలో ఉన్న ఆకేరు ను ఇసుక దొంగలు తోడేస్తున్నారు.. రాత్రింబవళ్లు ఇసుక తోలుకాలతో గూడెప్ప తండావాసులు ఇసుక తోలకాలతో , నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, బినామీ పేర్లతో ఉన్నాయని ఆరోపణలు వినపడుతున్నాయి. ట్రాక్టర్లు తోలే డ్రైవర్లకు డ్రైవింగ్



లైసెన్స్ లపై అనుమానాలకు తావిస్తోంది.. గుర్రప్ప తండా సర్పంచ్ నే ట్రాక్టర్లను లీజుకు తీసుకొని ,తన ఆధ్వర్యంలోనే ఈ దందా నడుస్తోందని ఆరోపణలు వినపడుతున్నాయి.. రాత్రంతా గుర్రప్ప తండా చుట్టూ పొలాల్లో ఇసుక కుప్పలు డంపు చేస్తున్నారు, ఆర్డర్ ఉన్నప్పుడు ఈ డంపుల నుండి ట్రాక్టర్ ఒక్క ఇంటికి నాలుగు నుంచి ఐదు వేలు సొమ్ము చేసుకుంటున్నారు అని తెలుస్తోంది.. అధికారులు వోల్టా చట్టంపై ప్రజలకు అవగాహనను నేర్పి, ఇసుక తోలకాలను. వెంటనే నిలుపుదల చేసి, భూగర్భ జలాలు, భవిష్యత్తులో జరగబోయే నీటి ఎద్దడి ప్రమాదాన్ని ముందు జాగ్రత్తతో గుర్రప్ప తండా పొలాల్లో ఉన్న ఇసుక డంపులను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గుర్రప్ప తండా వాసులతోపాటు చుట్టుపక్క ఉన్నటువంటి రైతులు కోరుతున్నారు






# ఐ ఎల్ పి ఎ నేషనల్ ప్రెసిడెంట్‌గా సుజాత చౌదంటే

**ఐ ఎల్ పి ఎ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్ జె శాంసన్**

**నేషనల్ కమిటీలో తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యత**

**నాగపూర్‌లో జరిగిన సదస్సులో నేషనల్ కమిటీ ఎన్నిక**

**తొలి సమయం డిస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 28**
ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ గా నాసిక్ కు చెందిన సీనియర్ న్యాయవాది సుజాత చౌదంటే ఎన్నికయ్యారు. శనివారం మహారాష్ట్ర నాగపూర్ పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ న్యాయవాదులు హాజరై నేషనల్ కమిటీని ఎన్నుకున్నారు. పూలే, అంబేద్కర్ సిద్ధాంతంతో సామాజిక న్యాయం ఎజెండాగా బాంసెఫ్ కు అనుబంధ విభాగంగా కొనసాగుతున్న ఐ ఎల్ పి ఎ నేషనల్ ప్రెసిడెంట్ గా మహిళను ఎన్నుకొని తన సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా నిలబెట్టారు. గత 10 సంవత్సరాలుగా న్యాయవాద సంఘంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐ ఎల్ పి ఎ అధ్యక్షుడు ఎన్ జె శాంసన్ ను నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కర్ణాటకకు చెందిన ప్రవీణ్ కుమార్ తల్వార్, ఉపాధ్యక్షులుగా సునీల్ డోంగర్ దివే, జాయింట్ సెక్రటరీగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాకుబ్ సిద్ధికి, కోశాధికారిగా గుజరాత్ రాష్ట్రానికి చెందిన విజయ్ డేనియల్, కార్యనిర్వాహక సభ్యులుగా నూకతోట రవికుమార్ (ఆంధ్రప్రదేశ్), బ్రిజేష్ జైశ్వార్ (మహారాష్ట్ర), డి ఆర్ వాగ్మోర్ (మహారాష్ట్ర), తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం కు చెందిన సుంకర భానుప్రియ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన జాతీయ అధ్యక్షులు సుజాత చౌదంటే, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజలకు మెజార్టీ ప్రజలకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు తెలియక బానిసత్వంలో జీవిస్తున్నారని, సమాజంలో ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు ప్రజలను చైతన్యం చేయడంలో ముందుకు వచ్చినప్పుడే సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐ ఎల్ పి ఎ పనితీరు దేశానికి ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని, ఒబిసి న్యాయవాదుల రాష్ట్ర సదస్సు నిర్వహించి రాష్ట్రంలో బి.సి జన గణన సాధించామని, దేశంలోనే మొదటగా మహిళా న్యాయవాదుల రాష్ట్ర సదస్సు నిర్వహించి న్యాయవాద రక్షణ చట్టం డిమాండ్ చేసి సాధించడంలో ఐ ఎల్ పి ఎ కీలకపాత్ర పోషించిందని అన్నారు. నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన వారికి గత 10 సంవత్సరాలుగా ఉచిత శిక్షణిస్తూ ఎంతోమంది పబ్లిక్ ప్రాసిక్యూటర్ లుగా, జడ్జీలుగా నియామకమవడానికి కృషి చేశామని, న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకుని అభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐ ఎల్ పి ఎ కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా విస్తరించి బహుజన వర్గాలకు అండగా నిలిచి దేశంలో సామాజిక న్యాయం సాధించడానికి త్యాగపూరిత ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎల్ పి ఎ ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, ఉపాధ్యక్షులు కందుకాల సురేష్, వివిధ రాష్ట్రాలకు చెందిన ఐ ఎల్ పి ఎ నాయకులు యోగేంద్ర యోగి, ధర్మేష్ సహారి, స్మిత తక్సాండే, పూనమ్, హర్షలి చౌబే, విశ్వరూప తదితరులు హాజరయ్యారు. కొత్తగా ఎన్నికైన నాయకులకు ఐ ఎల్ పి ఎ నాయకులు తీగల జీవన్ గౌడ్, చిల్ల రాజేంద్రప్రసాద్, సామ హేమలత, మామిడాల సత్యనారాయణ, బిచాల తిరుమలరావు, గోపికృష్ణ, భుజంగరావు, వెంకటేష్









ప్రసాద్, నిజామోద్దీన్, సిద్ధి రాములు, హోస్సెన్, వెంకటస్వామి, విలాసాగరం సురేందర్, పూసపాటి శ్రీనివాస్, తిరుపతి, టి.లక్ష్మీదేవి, దయాల సుధాకర్, టి హేమలత, రంగోజు బిక్షపతి, గాంగేయుడు, కేరిత్, రేణుక, కట్ట రమేష్, మనీశ్వరి, ఎలమాద్రి రవి, జన్ను పద్మ, గరిగె జ్యోతి, జన్ను ప్రభాకర్, పండుగ శ్రీనివాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రెస్ మల్కాజిగిరి జోన్


**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని జోనల్ కమీషనర్ రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణం**

**- అధికారుల వెనుకడుగుకు కారణం అంతర్గత ఒప్పందాలేనా ?**



**తొలిసమయం, మల్కాజిగిరి, ఏప్రిల్ 29 :**
మల్కాజిగిరి జోన్ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలు, అనుమతులు లేని నిర్మాణాలు దర్శనమిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఇందుకు పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లాన్) విభాగంలోని అధికారుల తీరే కారణమని అంటున్నారు. సామాన్య ప్రజలు చిన్న ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలు చెప్పే టౌన్ ప్లానింగ్ అధికారులు, కళ్ళముందే భారీ ఉల్లంఘనలు జరుగుతున్నా పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మౌలాలి సర్కిల్ పరిధిలోని వినాయక నగర్ లో ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొంది. వినాయక నగర్ పరిధిలోని మూడు గుళ్ళ పక్కన ఉన్న 100 ఫీట్ల ప్రధాన రహదారిపై ఒక భారీ భవన నిర్మాణం జరుగుతోంది. నిబంధనల ప్రకారం ఇక్కడ నివాస గృహ అవసరాల కోసం అనుమతులు తీసుకున్న సదరు యజమాని నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా పూర్తిస్థాయి వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. ప్రధాన రహదారిపై ఇలాంటి నిర్మాణాలు చేపట్టడం భవిష్యత్ లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని గత మూడు నెలలుగా స్థానిక ప్రజలు పలుమార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారని మండి పడ్తున్నారు. భవనం పునాది దశలో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రస్తుతము బిల్డింగ్ పూర్తి కావస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారిపై ఇంత భారీ నిర్మాణం జరుగుతుంటే అధికారులకు కనిపించడం లేదా అని








ప్రశ్నిస్తున్నారు. భవనం పూర్తయ్యే వరకు వేచి చూసి, ఆ తర్వాత తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటారా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారుల ఉదాసీనత చూస్తుంటే నిర్మాణదారులకు, అధికారులకు మధ్య భారీ స్థాయిలో అంతర్గత ఒప్పందాలు కుదిరాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మామూళ్ల మత్తులో పడి అధికారులు నిబంధనలను పక్కన పెట్టేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వినాయక నగర్ 100 ఫీట్ల రోడ్డులో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.